క్లుప్తంగా

నగరంలో వైద్య శిబిరం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని ద్వారకానగర్ సేవబస్తీలో శనివారం విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఇందూర్ జిల్లా ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా వైద్యులు కాలనీవాసులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. దినేష్ ఠాకూర్, గాజుల దయానంద్, దాత్రిక రమేష్, రామ్ చటర్జి, సతీష్, మహేష్, సురేష్, నీకేష్, సాయి పాల్గొన్నారు.

విద్యార్థులకు బుక్స్ పంపిణీ



జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జాన్కంపేట్ కార్పొరేటర్ వంశి పెన్నులు, నోటు పుస్తకాలను విద్యార్థులకు వితరణగా అందజేశారు. శనివారం వాటిని ఎంఈవో శ్రీనివాస్ పంపిణీ చేశారు. హెచ్‌ఎం జంగం అశోక్, సత్యంరెడ్డి, వెంకన్న, లింగారెడ్డి, లలిత, మనోజ్, వేణు పాల్గొన్నారు.

ప్రాంగణ నియామకాలకు అనూహ్య స్పందన

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన జాబ్ మేళాకు అనూహ్య స్పందన వచ్చినట్లు కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్ తెలిపారు. యాక్సిస్ బ్యాంక్, స్విగ్గీ, వరుణ్ మోటర్స్ హెచ్‌ఆర్ సిబ్బంది ఇంటర్వ్యూలు చేసి, ఎంపికైనా విద్యార్థులకు నియామక పత్రాలు అందజేసారని తెలిపారు. దాదాపు 280 మంది యువకులు వచ్చినట్లు తెలిపారు. డైరెక్టర్ నరాల సుధాకర్, ప్రిన్సిపల్ బాల కృష్ణ, రఘుతేజ, హన్మంతు, వినయ్, కుమార్, నరేష్, సందేష్, సందీప్ పాల్గొన్నారు.

స్వగ్రామానికి చేరిన మృతదేహం

మోపాల్: మండలంలోని సిర్‌పూర్ గ్రామానికి చెందిన చెన్నూరి బాల్‌రాజు ఇటీవల బహెరాన్‌లో మృతిచెందగా, శనివారం మృతదేహం స్వగ్రామానికి చేరింది. బాల్‌రాజ్ గత కొంత కాలంగా ఉపాధి నిమిత్తం బహెరాన్‌కు వెళ్లగా.. ఈనెల 15న పని ప్రదేశంలో విద్యుత్ షాక్‌తో మృతిచెందాడు. మృతి విషయంపై 19న కంపెనీ ప్రతినిధులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి చొరవతో బాల్‌రాజ్ మృతదేహం స్వగ్రామానికి చేరింది. బాల్‌రాజ్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. బాల్‌రాజ్ మృతదేహం రావడంతో బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

ఎలాంటి అక్రమాలు జరగలేదు

నిజామాబాద్‌అర్బన్: ఉపాధ్యాయ పదోన్నతులకు సంబంధించి ఎలాంటి అక్రమాలు జరగలేదని, ఆన్‌లైన్ పద్ధతిలో అన్ని సక్రమంగానే జరిగినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. కొందరు సంఘం నాయకులు అనవసరమైన ఆరోపణలు చేస్తూ జిల్లా విద్యాశాఖ పేరును ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. స్కూల్ అసిస్టెంట్ హెచ్‌ఎం పదోన్నతులలో మిగతా ప్రక్రియలు చేపట్టినట్లు పేర్కొన్నారు. సాంకేతిక కారణాలతో ఏదైనా పొరపాట్లు జరిగితే సంబంధిత ఉపాధ్యాయుల నుంచి అప్లికేషన్లు తీసుకున్నామని, అలాంటి వాటికి రాష్ట్ర అధికారులకు పంపించి సవరణ చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. అంతేకానీ అనవసరమైన ఆరోపణలు చేయడం సరైనది కాదన్నారు.

పాఠశాల విద్య అత్యంత కీలకం



డిచ్‌పల్లి: విద్యార్థి జీవితంలో పాఠశాల విద్య అత్యంత కీలకమని జిల్లా జడ్జి సునీత కుంచాల పేర్కొన్నారు. మండలంలోని డిచ్‌పల్లి ఖిల్లా జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు శనివారం పాఠశాలలో చదివిన 1989–90 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు డిక్షనరీలు, స్కూల్ బ్యాగ్స్ వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా జడ్జి సునీత కుంచాల, గౌరవ అతిథిగా పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ పాల్గొని, డిక్షనరీలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు నూతన టెక్నాలజీ గురించి అవగాహన కలిగి ఉండాల్నారు. అనంతరం 2002–2003 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు వాటర్ ఫిల్టర్‌ను అందజేశారు. హెచ్‌ఎంలు సీతయ్య, నరేష్, ఆనంద్, సాయిలు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

డీఎస్‌కు ఘన నివాళి



నివాళులు అర్పిస్తున్న ఇందల్వాయి నాయకులు



నగరంలో డీఎస్ ఫ్లెక్సీ వద్ద నివాళులు అర్పిస్తున్న అభిమానులు

ఇందల్వాయి/ఖలీల్‌వాడి/నిజామాబాద్‌నాగారం: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పీసీసీ అధ్యక్షుడు డీ.శ్రీనివాస్ మృతి చెందిన వార్త తెలుసుకున్న రూరల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఆయనకు నివాళులు అర్పించేందుకు హైదరాబాద్‌కి తరలివెళ్లారు. శ్రీనివాస్ మృతిపట్ల విచారం వ్యక్తం చేస్తు వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి, జిల్లాకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. డీసీసీ ప్రదాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, కిసాన్‌ఖేత్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, నాయకులు ఎన్.బీ. వెంకట్ రెడ్డి, లారి గంగారెడ్డి,పీపీ రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

నిజామాబాద్ నగరంలో..

నగరంలోని తిరుమల టాకీస్ చౌరస్తాలో డీఎస్ చిత్రపటం వద్ద ధాత్రిక రమేష్ ఆధ్వర్యంలో శీనన్న అభిమానులు రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళులు అర్పించారు. రమేష్ మాట్లాడుతూ.. డీఎస్ మరణం మాకు చానా దిగ్భ్రాంతిని గురి చేసిందన్నారు. నాయకులు శ్రీహరిశర్మ, బంజర రమేష్, నాంచారి యతిన్, అజహర్ బట్టి కాడి నర్సింలు,దేవిదాస్, శ్యాం, అఖిల్, రవీందర్ లాల్, రవి తదితరలున్నారు. డీ శ్రీనివాస్ మృతి పట్ల జిల్లా మాల సంఘం నేతలు సంతాపం వ్యక్తం చేశారు. డీఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం వహించారు. నాయకులు, టీఎన్‌జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గైని గంగారాం, టీఎన్జీవో అధ్యక్షుడు అలుక కిషన్, మేయర్ దండు నీతూ కిరణ్, అంగారి ప్రదీప్, జిల్లా అధ్యక్షులు చిట్టేటి మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాజు, దుబ్బ దళిత సంఘాలు, పాముల బస్తీ దళిత సంఘాలు కోటగల్లి, దళిత సంఘాలు, పోచమ్మ గల్లి దళిత సంఘాలు, కంటేశ్వర్ మాల ఉద్యోగుల సంఘం సభ్యులు ఉన్నారు.

రూరల్ నియోజకవర్గంలో డీఎస్ కీలక పాత్ర..

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): నిజామాబాద్ జిల్లాలో డిచ్‌పల్లి అసెంబ్లీ నియోజవర్గం పేరును 2009లో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంగా మార్పించిన ఘనత డి.శ్రీనివాస్‌కు దక్కుతుంది. అంతకు ముందు మూడుసార్లు నిజామాబాద్ అర్బన్ నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన డీఎస్ అనంతరం అసెంబ్లీ పునర్విభజనలో భాగంగా డిచ్‌పల్లిని నిజామాబాద్‌రూరల్‌గా మార్చేలా చక్రం తిప్పారు. అర్బన్‌లో డీఎస్‌కు అండగా నిలిచిన నిజామాబాద్ రూరల్ మండలం (ప్రస్తుతం మోపాల్, నిజామాబాద్ రూరల్ మండలాలు) నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో కలిశాయి. దీంతో ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయదానికే డీఎస్ డిచ్‌పల్లి నియోజకవర్గం పేరును నిజామాబాద్ రూరల్‌గా మార్పుచేయించినట్లు రాజకీయవర్గాలు పేర్కొన్నాయి. 1952లో డిచ్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడింది. కాగా 1957 నుంచి 1977 వరకు డిచ్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గాన్ని రద్దుచేశారు. తిరిగి 1978లో డిచ్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడింది. 30ఏళ్లకు ఒకసారి దేశమంతా జరిగే అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా డిచ్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గంను నిజామాబాద్ రూరల్‌గా మార్పు చేశారు. 2009లో నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటు తర్వాత టీడీపీ నుంచి మండవ వెంకటేశ్వరరావు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో నిజామాబాద్ రూరల్ నుంచి డీ.శ్రీనివాస్ కాంగ్రెస్ తరపున పోటీ చేశారు. ఆయనపై టీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ విజయం సాధించారు.

డీఎస్‌కు వెన్నుదన్నుగా రూరల్ మండలాలు

నిజామాబాద్ రూరల్: డి. శ్రీనివాస్ 1989, 1994, 2004 సంవత్సరాలో నిజామాబాద్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా మూడు సార్లు ప్రాతినిధ్యం వహించారు. రూరల్, మోపాల్ మండలాల ప్రజలతో అయనకు అత్యంత సాన్నిత్యం ఉండేది. ఎలాంటి సమస్యకైనా పరిష్కారం చుపేవారిని అయా మండలాల నాయకులు గుర్తు చేసుకుంటున్నారు. ఆయన మరణంతో రూరల్, మోపాల్ మండల ప్రజలు ఆయన చేసిన మంచి పనులు గురించి చర్చించుకుంటున్నారు. ఆయనతో ఉన్న అనుబంధాలను నెమరు వేసుకుంటున్నారు.





మాధవనగర్ బైపాస్ వద్ద డీఎస్ అంత్యక్రియల కోసం స్థలాన్ని చదును చేస్తున్న ట్రాక్టర్.. రోడ్డు మార్గం వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లు

ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి



పదవీ విరమణ చేస్తున్న వారిని సన్మానిస్తున్న సీపీ



పార్వతి దంపతులను సన్మానిస్తున్న వైద్యసిబ్బంది

ఖలీల్‌వాడి: ఉద్యోగులకు పదవీవిరమణ తప్పదని పోలీస్‌కమిషనర్ కల్మేశ్వర్ తెలిపారు. నిజామాబాద్ పోలీస్ శాఖలో జూన్ 30న పదవీ విరమణ చేస్తున్న సిబ్బందిని శనివారం ఆయన సన్మానించారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పోలీస్‌శాఖలో ఎంతో పని ఒత్తిడితో విధులు నిర్వహించి, ఎలాంటి రిమార్కు లేకుండా పదవీవిరమణ చేయడం గొప్ప విషయమన్నారు. సీటీసీలో ఎస్సైగా పని చేస్తున్న ఎల్లయ్య, నిజామాబాద్ రూరల్ ఏఎస్సై రాములు, పోలీస్‌కంట్రోల్ రూమ్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పని చేస్తున్న రామ్‌సింగ్, మహిళా పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న హెడ్‌కానిస్టేబుల్ జనార్ధన్ పదవీ విరమణ చేయనున్నారు. అదనపు డీసీపీ (అడ్మిన్) కోటేశ్వర రావు, సీసీఆర్‌బీ ఏసీపీ రవిందర్‌రెడ్డి, ఆఫీస్ సూపరింటెండెంట్ శంకర్, పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో..

నిజామాబాద్‌నాగారం: నగరంలోని జీజీహెచ్‌లో అసిస్టెంట్ నర్సింగ్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న పార్వతి శనివారం పదవీ విరమణ చేశారు. ఈసందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రతిమరాజ్ పాల్గొని, మాట్లాడారు. విధి నిర్వహణలో పార్వతి అంకితభావంతో పనిచేశారన్నారు. అనంతరం ఆమెను సన్మానించారు. సిబ్బంది బాలరాజు, సంతోష్, చంద్రకళ, లలిత, పారిజాతం ఉన్నారు.

బాలికల జూనియర్ కళాశాలలో..

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల అధ్యాపకుడు సాయిలును శనివారం జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి రవి కుమార్ సత్కరించారు. ప్రిన్సిపాల్ నుస్రత్ జహాన్, నర్సయ్య, లక్ష్మీనారాయణ, బండారి భాస్కర్, రాజేశ్వర్, లావణ్య, శైలజ తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో..

నిజామాబాద్ రూరల్: మండలంలోని సారంగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మనోహర స్వామి పదవీ విరమణ సందర్భంగా శనివారం వారిని సారంగాపూర్ వీడీసీ సభ్యులు సన్మానించారు. హన్మంతు, శ్రీనివాస్‌గౌడ్, హరిచంద్, సుదర్శన్, వెంకటేష్, అశోక్ ఉన్నారు.



మనోహర స్వామిని సన్మాస్తున్న వీడీసీ సభ్యులు

బాధ్యతల స్వీకరణ

బాల్కొండ: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ డివిజన్–1 సూపరింటెండెంట్‌గా టీఎన్జీవోస్ పోచంపాడ్ అధ్యక్షుడు జాన్ సుభాకర్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనను డివిజన్– 1 విభాగంలోని అధికారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ గణేష్, హెచ్‌డీ భూమన్న, గణాంక అధికారి జగదాంబరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పనుల పరిశీలన

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను మున్సిపల్ కమిషనర్ రాజు పరిశీలించారు. పట్టణంలోని 3, 19 వార్డులో నిర్మిస్తున్న డ్రైనేజీలను పరిశీలించారు. అలాగే అక్రమ ఇంటి నిర్మాణాలను పరిశీలించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఇళ్లకు నోటీసులు జారీ చేశారు. సానిటరీ ఎస్సై మహేష్, టీపీవో హరీష్, అర్జున్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల డబ్బుల పంపిణీకి బ్రేక్

సాక్షి ఎఫెక్ట్..

నిజామాబాద్‌నాగారం: ఎన్నికల విధుల్లో పాల్గొన్న అధికారులకు డబ్బుల పంపిణీలో నెలకొన్న గందరగోళంపై శనివారం సాక్షి దినపత్రిలో కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి మున్సిపల్ కమిషనర్ మంద మకరందు స్పందించి, సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన్నట్లు తెలిసింది. ఇష్టారాజ్యాంగా ఎందుకు పంపిణీ చేశారని ప్రశ్నించారు. ఉద్యోగులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిసింది. ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయం, ఆవేదనపై 'సాక్షి' చాలా చక్కగా బయట పెట్టడంపై ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు. కమిషనర్ దృష్టికి మేము చెప్పలేకపోయిన సాక్షి కథనం మాకు అండగా నిలిచిందని పెర్కొన్నారు.

సమాచారం..

దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల/కళాశాలలో ఔట్‌సోర్సింగ్ విధానంలో బోధించుటకు అనుభవజ్ఞులైన అధ్యాపకులు, డాటఎంట్రీ ఆపరేటర్ పోస్టులకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాజశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. డాట ఎంట్రీ ఆపరేటర్ పోస్టుకు పీజీడీసీఏతో పాటు డిగ్రీ కలిగి ఉండాలన్నారు. అధ్యాపకులు ఇంగ్లీష్, మ్యాథ్స్, జువాలజీ, కెమిస్ట్రీ పోస్టులకు సంబంధిత సబ్జెక్టులలో పోస్ట్ గ్రాడ్యుయేషన్, బీఈడీ కలిగి ఉండాలన్నారు. పోస్టులకు అర్హత కలిగిన మహిళ అభ్యర్థులు జులై 3లోపు కళాశాలలో ఉదయం 9గం. నుంచి సాయంత్రం 4గం. వరకు సంప్రదించాలన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	200
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,900	వెండి (కిలో)	92,000
22 క్యారెట్స్	67,240		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	40	60	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	60	100
జీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	15	30	ఆలుగడ్డ	30	50
బీర్నసుకాయ	80	100	గోబిగడ్డ	25	50
కాకరకాయ	50	75	గోబిపువ్వు	60	80
వంకాయ	15	30	బీట్‌రూట్	30	60
పాలకూర	30	50	కరివేపాకు	40	70
మెంతికూర	70	100	చామగడ్డ	40	60
కొత్తిమీర	70	100	గోరుచిక్కుడు	60	80
పుదీనా	60	90	చిక్కుడుకాయ	70	100
క్యాప్సికం	60	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	కల్కి–2898 ఏడీ(తెలుగు)–11.20, 2.55, 6.30, 10.05
స్క్రీన్-2	కల్కి–2898 ఏడీ (తెలుగు) – 10.00
స్క్రీన్-3	కల్కి–2898 ఏడీ (3డీ తెలుగు) – 11.50, 3.25,7.00, 10.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కల్కి–2898 ఏడీ(3డీ తెలుగు)–8.00, 11.45, 3.30,7.15, 11.00
స్క్రీన్-2	కల్కి–2898 ఏడీ(3డీ తెలుగు) – 10.45, 2.30, 6.15, 10.00 మహారాజ (తెలుగు) – 1.00, 7.45
స్క్రీన్-3	కల్కి–2898 ఏడీ (తెలుగు) – 5.40, 9.10, 12.40, 7.10, 10.40 మహారాజ(తెలుగు)– 4.10
స్క్రీన్ -4	కల్కి–2898 ఏడీ (తెలుగు) – 8.30, 12.15 కల్కి–2898 ఏడీ (హిందీ)– 6.45, 10.30 ముంజ్య (హిందీ)– 4.00
దేవి	కల్కి–2898 ఏడీ(తెలుగు)
నటరాజ్	కల్కి–2898 ఏడీ(తెలుగు)
విజయ్	కల్కి–2898 ఏడీ(తెలుగు)

బీడు భూములకు రైతుభరోసా ఇవ్వొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు



గుండారంలో మాట్లాడుతున్న అధికారులు



డిచ్‌పల్లిలో మాట్లాడుతున్న రాంచందర్‌గౌడ్

మోపాల్: రాష్ట్రంలోని లక్షల ఎకరాల పడవ్ భూములకు రైతు భరోసా ఇవ్వొద్దని తద్వారా ప్రజాధనాన్ని కాపాడినవారవుతారని రైతులు అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు మండలంలోని బాడ్సి, మోపాల్, బోర్గాం సొసైటీల్లో శనివారం ప్రత్యేక మహాజనసభ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా రైతు భరోసాపై రైతుల అభిప్రాయాలను అధికారులు స్వీకరించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన డీపీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం వ్యవసాయ, సహకార శాఖ ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తుందన్నారు. రైతు భరోసాపై అభిప్రాయాలు సేకరించడం కోసమే సమావేశాలు ఏర్పాటు చేస్తున్నమన్నారు. ఈసందర్భంగా రైతులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. ముఖ్యంగా వందల, వేల ఎకరాల పడవ్ భూములకు రైతు భరోసా వర్తింపచేయవద్దని, పది ఎకరాల వరకు పథకాన్ని వర్తింపజేయాలని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా వీలైనంత త్వరగా రైతు భరోసా నిధులు జమ చేయాలని, పెట్టుబడికి ఇబ్బంది అవుతుందని సమావేశం దృష్టికి తీసుకవచ్చారు. సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్లు చంద్రశేఖర్‌రెడ్డి, లింగం, వ్యవసాయశాఖ ఏడీఏ ప్రదీప్, సొసైటీ చైర్మన్లు మోహన్ రెడ్డి, గంగారెడ్డి, వైస్‌చైర్మన్లు జయకృష్ణ, రాజాకిషన్, తిరుపతి, సీఈవోలు నర్సయ్య, సాయిచంద్,కృష్ణ, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

రూరల్ మండలంలో..

నిజామాబాద్ రూరల్: మండలంలోని గుండారం, పాల్దా గ్రామంలో వ్యవసాయ అధికారిణి, కోపరేటీవ్ అధికారిణి వసంత, ఏవో జాదవ్ హీరా ముఖ్య అతిథులుగా పాల్గొని రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు రైతుల అభిప్రాయాలను సేకరించారు. పది ఎకరాలలోపు ఉన్న వ్యవసాయ భూములకే రైతుబంధు ఇవ్వాలని రైతులు తెలిపారు. అంతేకాకుండా పది ఎకరాలు ఉండి ఐటీ (ఇన్‌కంమ్‌టాక్స్) చెల్లిస్తున్న రైతులకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. కౌలు రైతులకు రైతుబంధును అందించాలని తెలిపారు. గుండారం చైర్మన్ దాసరి శ్రీధర్, పాల్దా చైర్మన్ శ్రీనివాస్, సీఈవోలు అనంత లక్ష్మీ, రాకేశ్ పాల్గొన్నారు.

డిచ్‌పల్లి మండలంలో..

డిచ్‌పల్లి: పది ఎకరాల వరకు రైతులకు రైతుబంధు అమలు చేయాలని పలువురు రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు. మండలంలోని డిచ్‌పల్లి, బర్ధిపూర్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ప్రత్యేక మహాజన సభ (రైతుబంధు పథకం అమలుపై సలహాలు, సూచనల కోసం) శనివారం నిర్వహించారు. ఈ సభలకు జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్ హాజరై రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. మహాజన సభలో తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని డీఏవో తెలిపారు. పది ఎకరాల వరకు రైతుబంధు అమలు చేయాలని, నాలా భూములు, చెరువులు, సాగులేని భూములకు రైతుబంధు అవసరం లేదని పలువురు రైతులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. అలాగే అదాయపన్నుతో సంబంధం లేకుండా అందరు రైతులకు రైతుబంధు ఇవ్వాలి. ప్రతి సీజన్‌లో జూన్ 10లోపు నవంబర్ 15లోపు రైతుబంధు అందేలా చేయాలన్నారు. మహాజన సభల్లో సొసైటీ చైర్మన్లు రాంచందర్‌గౌడ్, రామకృష్ణ, వైస్ చైర్మన్‌లు గంగారాం, సాయిలు, ఏవో రాంబాబు, ఏఈవోలు భావన, రూపేష్, అశ్రిత, సొసైటీ డైరక్టర్లు, సీఈవోలు కిషన్, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

నూతన చట్టాలపై అవగాహన ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి కనకదుర్గ



పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు

తెయూ(డిచ్‌పల్లి) : లా విద్యార్థులు నూతన క్రిమినల్ చట్టాలలో ఉన్న వివిధ కొత్త సెక్షన్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని నిజామాబాద్ ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జి కనకదుర్గ పేర్కొన్నారు. తెలంగాణ యూనివర్సిటీ న్యాయ కళాశాలలో శనివారం ప్రిన్సిపాల్ ప్రసన్నరాణి అధ్యక్షతన న్యూ క్రిమినల్ లాపై వర్క్‌షాప్ నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జడ్జి కనకదుర్గ హాజరై మాట్లాడారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య సంహిత చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రత్యేక అతిథిగా హాజరైన తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ ఆర్ఎస్ శ్రవణ్‌కుమార్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నూతన క్రిమినల్ లాస్‌లో వివిధ కొత్త సెక్షన్లు, ఎదురయ్యే సవాళ్లను వివరించారు. అధ్యాపకులు స్రవంతి, నాగజ్యోతి, న్యాయ విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి పనులకు సీజ్ చేసిన ఇసుక

రెంజల్(బోధన్): బోర్గాం శివారులో సీజ్ చేసిన ఇసుక నిల్వలను జాతీయ రహదారి పనులకు తరలిస్తున్నట్లు తహసీల్దార్ శ్రావణ్ కుమార్ తెలిపారు. ఇటీవల బోర్గాం శివారులో సుమారు 1000 ట్రాక్టర్ల అక్రమ ఇసుక నిల్వలను గుర్తించి సీజ్ చేశారు. పెద్దమొత్తంలో ఇసుక నిల్వలు పట్టుబడటంతో జిల్లా కలెక్టర్‌కు చర్యల నిమిత్తం నివేదికను పంపారు. సీజ్ చేసిన ఇసుక నిల్వలకు వేలం వేయడం ఆనవాయితీగా వస్తుంది. అందుకు భిన్నంగా ప్రభుత్వ పనులకు తరలించడంతో అక్రమార్కుల్లో ఆందోళన ఏర్పడింది.

సొమ్ము రికవరీకి కృషి చేస్తా

మాక్లూర్: గత చైర్మన్ హయాంలో జరిగిన నిధుల దుర్వినియోగాన్ని రికవరీ చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ప్రస్తుత మాక్లూర్ సొసైటీ చైర్మన్ బూరోళ్ల అశోక్ స్పష్టం చేశారు. ఈ విషయంలో తన పదవి పోయినా పర్వాలేదన్నారు. శనివారం సొసైటీలో నిధుల దుర్వినియోగ విషయమై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కల్లెడి, అడవి మామిడిపల్లికి చెందిన రైతులు పోశెట్టి, గంగాధర్‌గౌడ్, విండో మాజీ చైర్మన్ దయాకర్‌రావులు మాట్లాడారు. సొసైటీలో సుమారు రూ: 2 కోట్లకు పైగా దుర్వినియోగమైనట్లు ప్రాథమిక విచారణలో తేలిందని ప్రస్తుత సీఈవో సీహెచ్ విష్ణువర్ధన్ వెల్లడించారు. బాధ్యుల వద్ద డబ్బులను రికవరీ చేసి, జైలుకు పంపించాలని రైతులు కోరారు.